వేమన ఆంధ్రభాషానిలయము
సంఖ్య 7-7
గ్రంథ సంఖ్య: 5 347

శ్రీ

రుక్మాంగదమహారాజ చరిత్రము.

అనగా

ఏకాదశీమాహాత్మ్యము.

ఇత్యాది

విశాఖపట్టణజిల్లా, అనకాపల్లి వాస్తవ్యులగు

బీ. బాలాజీదాసునిచే

వ్రాయబడినది.

ప్రకటనకర్త

బీ. అమ్మన్న

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
డి. కే. పంత్ చే
ముద్రింపబడినది.

నాల్గవ కూర్పు: 500 ప్రతులు

Reprint.

1921

Registered Copy-right.

Price 0-8-0. వెల రూ 0-8-0

VEMANA ANDHRA BHASHA NILAYAM, HYDERABAD

శ్రీ

రుక్మాంగదమహారాజ చరిత్రము.

అనగా

ఏకాదశీమాహాత్మ్యము.

ఇయ్యది

విశాఖపట్టణజిల్లా, అనకాపల్లి వాసుండగు

బీ. బాలాజీదాసుని చే

వ్రాయబడినది.

ANDHRA BHASHA NILAYAM

ప్రకటనకర్త

బీ. అమ్మన్న.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

డీ. కే. పంత్ చే

ముద్రింపబడినది.

నాల్గవ కూర్పు: 500 ప్రతులు

Reprint.

1921

Registered Copy-right.

Price 0-8-0. వెల రూ 0-8-0

ప్రకటన.

ఈక్రింద నుదహరించిన గ్రంథములు బీ. బాలాజీదాసు అండు కో, అనకాపల్లి, విశాఖపట్టణంజిల్లా అని వ్రాసిన వచ్చును.

1	కుశలవ విజయం	రు. 0-8-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక పురూరవ	0-8-0
5	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాకరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కర్ణానందదాయిని (పద్యములు)	0-6-0
14	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2 భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి విరచితము	0-4-0
19	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0

సుమిత్రుడు—బాటసారి
కదంబుడు—డిటో.
సూతుడు—ఒక ముని.
నారదుడు—డిటో.
రుక్మాంగదుడు—కథానాయకుడు.
ధర్మాంగదుడు—రుక్మాంగదుని కొడుకు.
యముడు—నరకాధిపతి.
విష్ణు.

సంధ్యావళి—రుక్మాంగదునిభార్య
మోహిని—బ్రహ్మమానసపుత్రి.
చంద్రరేఖ—ధర్మాంగదుని భార్య
కుముద్వతి—సంధ్యావళి దాసి.

శ్రీ

రుక్మాంగదమహారాజచరిత్రము

గీ॥ తల్లిదండ్రులు లేనట్టి ధన్యుడెవడొ
చావుపుట్టుక గనరాని సరసుడెవడొ
హెచ్చుతగ్గుల నెంచని యీశుడెవడొ
అట్టి భగవంతు నురుభక్తినాశ్రయింతు॥

గురుస్తుతి.

క॥ తగ నాంధ్రభాష గఱపిన
తగవరి పాట్నూరికులసుధావార్ధివిధుం
డగు వెంకటసాము మదీ
యగురుని మదిలోదలంతు ననవరతంబున్॥

కవివంశావళి.

సీ॥ ఫలసస్యవృద్ధి సద్వ్యాపారములచేత నమరు అనకాపల్లి గ్రామసిల
యుండ। సుభరద్వాజస గోత్రప్రవావనప్రభుడు లక్ష్మణదాస
పౌత్రకుండ। రహిమీఱ కేశవరామాఖ్యునకు గన్నమాంబకు
నేద్వితీయాత్మజుండ। విశ్రుతగానప్రవీణుడౌ బాలాప్రసాదు
గారికి నేసహోదరుండ

గీ॥ శైలజాహృదయాబ్జ భాస్కరకటాక్ష
వీక్షణప్రాప్త గానకవిత్వయుతుడ
శ్రీరమేశకథా బోధనారతుండ
నరయ బాలాజిదాస నామాంకితుండ॥

సభా వందనము.

సీ॥ రాజశాసనమునీఱక పనుల్దీర్పనుద్యోగించుచున్న యుద్యోగు
లార। పలుకులచెలితోడ దులదూగుచున్న గీర్వాణాది భాషా

ప్రవీణులార । కఠినచిత్తమ్ములకరగింప గనుసమర్థతగలగాయక
ప్రౌఢులార । కలిగినదానితో గనుదృష్టినొంది సత్కృప బీ
దలనుగాచు గేస్తులార

గీ॥ పాటచదువులయందు దల్పపరిచయుండ
నిందుగల తప్పులెన్నక నేవచింప
దలచియున్నట్టి సచ్చరిత్రముల నిప్పు
డాలకింపగ వేడుదు నార్యులార॥
(సుప్రతుడు కదంబుడు దేశాటన జేయుచు)

కద—సుప్రతి! ఆపట్టణంబెన్నడైన జూచితివా?
సు—మిత్రమా! పదియారేండ్ల ప్రాయమున జూచియుంటి ... నదే
రుక్మాంగద మహారాజు పాలించెడి విదిశానగరము,

నవరోజు - ఆదితాళము.

1 ఆ నగరపు సోయగమ్ము నలవియె వర్ణింప మనకు ॥నా॥
2 దీనజనులు గానరారు । ధీయుతులచ్చోటివారు
దానగుణరూపములకు । సరిగారలసురకాంత
లానారద సద్గానం । బాసింపరు వారకాంత ॥నా॥
3 కూనవయనువారెనన్ । ధ్యానింతురు బాలాజిన్
వేననేలు ఫలజాతులు । వింత వింతలగునూతులు ।
సూనంబులనొప్పు । నుద్యానవనంబులచొప్పు ।
నేనా వర్ణింపగలను । దానిచూచితీరవలె ॥నానగ॥

వ॥ సకలసంపదలచే దులదూగుచున్న

తో॥ ఆవిదిశానగరమునకు ప్రభువై । యలరెరుక్మాంగదుడను।
భావజజనకునిపాదాబ్జామృత । పానముజేయుచునుండు ।

కద—ఆ మహారాజు ప్రవర్తన యెట్టిది ?
సు—కదంబా! నేవిన్నంతవరకు జెప్పెదనాలకింపుము.

సీ॥ తనరాజ్యమెల్లమంత్రిని జూడుమని తెల్పి యితరదేశముజోవ ని

యుక్తోనడు । త్రాడుగట్టినదాని దవిలియుండునుగాని యితరకాంతలను గన్నెత్తి కనడు । సొంతతోటలలోని సుమఫలాదుల వార్త్రి తాళికినిడుగానియమ్మ్రమనడు । ఎదుటికల్మినిజూచి మదినోర్వలేక కొండెములాడువారి చాడీలు వినడు ।

గీ॥ ఆర్యజనసన్నుతుండు దీనావనుండు
అర్కకులమండనుండు విద్యారతుండు
క్రూరరిపుఖండనుండు సద్గుణగణుండు
అతనుసమసుందరుండు రుక్మాంగదుండు॥

వ॥ మఱియు నీతనిభార్య సంధ్యావళి.

బేహాగ్ — త్రిశ్రగతి.

1 ఆచెలి తంగెడు బూచినట్టులుండు
చూచితీరవలె దాని కడలి
రాచూలియంశమ్ము బూని నట్లు
నోచునానూగారు త్రాచు కొప్పు నాచు ॥ఆచె॥
2 కన్ను లాడు లేడి చెన్ను గని కాళ్ళ
దన్ను గెంపు లీను మోవి ముక్కు
నెన్న నవ్వు బువ్వు తీవి యన్ను
మిన్న నాభిసురపొన్న నడుమునున్న ॥ఆచె॥
3 రూపమున కేమి భూపుత్రి గుణములు
చూపట్టుచున్నట్టి వెలది, బాలా
జీపైగడుభక్తి గలది బీదలు
దాపున జేర దయ జూపు నాతి బాపు ॥ఆచె॥

కద — ఈ మహారాజునకు సంతానముకలదా?

ను — శ్రీహరికటాక్షంబునగొమరుండుదయింప ధర్మాంగదుడను పేరిడె

త॥ తనయుండుదయింపగ భూపతిమో । దమునసత్పండితులకు ।
నెనలేని పట్టుబట్టల రూకలనిచ్చి పంపెనెలపులకు ॥

పిదప పిండివంటలతో నాని రు । పేదలకన్నము బెట్టి।
పదియూరల పచ్చడ మొకరూకయు బ్రతినరుని చేత బెట్టి।
హద్దులేని సంతోషముతో రాజ్యము బాలింపుచునుండఁ।
ముద్దుకొడుకు శుక్లపక్ష చంద్రుని పోలిక బెరుగుచుండెఁ।

కద—ధర్మాంగదుండు గుణవంతుడేనా ?
సు—నాకు దెలిసినంతవరకు దెల్పెద నాలకింపుము.

సీ॥ ఘనపండితుల శక్తి గనిపెట్టదగు తెల్వి నిజగురునొద్దను నేర్చి
నాడు । ప్రధనవీరులగర్వ భంగంబుగావింప మించువిలువిద్య సా
ధించినాడు । గంధసింధురతురంగ స్యందనాందోళి కారోహణాల
గడిదేరినాడు । అఖిలరాజ్యవ్యవహార మాద్యంతమ్ము స్వయ
యముగానే గనిపట్టినాడు॥

గీ॥ వాక్చమత్కృతిగురుడు రూపమున మరుడు
ఈవిలో నీరధరుడు సాహిత్యపరుడు
మానిసంప్రీతికరుడు సన్మార్గచరుడు
ఇట్టిధర్మాంగదుని మనమెన్న గలమె॥

కద—ధర్మాంగదునకు వివాహమైనదా ?
సు—ఈతని భార్య మాళవదేశ రాజపుత్రికయగు చంద్రరేఖ

సీ॥ మగనికిమును లేచి మజ్జనంబొనరించి దినకరుభ్యక్తి బ్రార్థింపు
చుండు । విభుడు లేచిన యంత వినయంబుతో జేయ వలసిన సేవలు
సలుపుచుండు । తలలోని నాలుకవలె సాటివారితో నాడుబిడ్డల
తోడ గూడియుండు । పరమేశ్వరునికథల్ వ్రాసిన సద్గ్రంథముల
జూచి తా బ్రొద్దుబుచ్చుచుండు

గీ॥ అత్తమామలగని కడుభక్తి మ్రొక్కు
ఇతరపురుషులగనుగొన్న నింటనక్కు
అందమున వేల్పుచేడెల నడగద్రొక్కు
సజ్జనామరతమశాఖ చంద్రరేఖ॥

కథాప్రారంభము.

రుక్మా—ఓసూతమునివరా భవద్దర్శనంబున ధన్యుండ నైతి.

ఝంఝూటి - ఆదితాళము

మునివరకనుమా! మనవివినుమా ముని॥
చతురవచనడిగితి నామనమునగల
సందేహాము బాపుము దయచూపుము ముని॥
శ్రుత్యర్థవిదులు మీరలు శాస్త్రముజూచి యానతింప నేప
లేదే। కృత్యంబున బాలాజీ। వరదుని కృపారసము
గందురో యఘు మొందరో ముని॥

సూ—రాజపుంగవా! నాకుదెలిసినంతవరకు జెప్పెద నాలకింపుము.

శ్లో. ధరాధినాథా! వ్రతములలో స। త్యవ్రతమే మొదటిది
పరాపేక్షవిడిచి స్వస్త్రీలజే। బట్టియుండుట రెండవది
పిదప నేకాదశీవ్రతమ్ము గా। వింపగలదు లాభమ్ము
ఇదిచేయుచు బైరెండువ్రతమ్ములు। వదలిననిరర్థకమ్ము

వ. మఱియు భూపసత్తమా!

సీ. దుర్భరసంసార తోయధి దరియింప చిరునావ యేకాదశీవ్రతమ్ము
వ్యసనసప్తకముచేవచ్చు పాపాహికి శిఖిరాజ మేకాదశీవ్రతమ్ము
సౌఖ్యదంబగుస్వర్గ సౌధాగ్రమెక్కింప జిగిమెట్టు లేకాదశీవ్రతమ్ము
మాయాంధకారమ్ము మడియింప వేడిజేజేవెలు యేకాదశీవ్రతమ్ము
గీ. చిక్కులెడలించు నేకాదశీవ్రతమ్ము
సిరిని సమకూర్చు నేకాదశీవ్రతమ్ము
చిత్పదంబిచ్చు నేకాదశీవ్రతమ్ము
చిరసుఖప్రద మేకాదశీవ్రతమ్ము॥

వ. కావున మీవంటి రాజులాచరింపదగినది

రుక్మా—మునికులసత్తమా! భవదాలాపంబులు వీనుదోయికి నెంతయో సంతసమొదవించినవి.

ఉ. ఓమునిసార్వభౌమ భవదుక్తములైన వ్రతంబు లెల్లనే
నేమముతోడఁ జేసి భవనీరధి దాటి సమస్తనిర్జర
స్తోమముచుట్టిగొల్వ సిరితోడుత మూగెడి నీలనీరద
శ్యాముని పాదపద్మములసన్నిధి నెప్పుడునుందు హాయిగన్.

సూ—భూపగ్రామణీ! మంచిది నేనిజమందిరమునకరిగెద.

రుక్మాం—మహాభాగ్యము. (బంధువుల రావించి)

కీరవాణి-ఆదితాళము.

ధన్యుఁడనైతి బాంధవులారా! నే ధన్యు॥
సన్న్యాసి యొక్క సంగతిదెల్పెను॥ ధన్యు॥
దశమినాడేకభుక్తముజేసి యేకా
దశినుపవసించి మాధవుచరిత్రల నా
నిశియెల్ల జాగరమునజరిపి ద్వా
దశినాఁడుదయమ్మున సజ్జనులకు
సశనంబిడువారల బాలాజ దయను బ్రోతుఁడు గాగలరనుచు
వింటి ధన్యు॥

మంత్రిపుంగవా!

కం. మనరాజ్యములో నివసిం
చిన జనులీవ్రతము నెప్డు జేయుటకై శా
సనమంపుడటుల గావిం
పనివారలు దండనమ్ముబడయుదురనుచున్॥

మంత్రి—భూస్వామీ! చిత్తము.

(వెట్టివాని రావించి యాజ్ఞాపింప వాఁడేనుఁగుపై నెక్కి భేరీవాయించుచు)

వెట్టి—జనులారా! రుక్మాంగదమహారాజుగారి శాసనము వినుండు. దశమినాడేకభుక్త మొనరించి యేకాదశినాఁడుపవాసముజేసి నాటి రాత్రి హరిచరిత్రలనాలకింపుచు జాగరణ మొనరించి ద్వాదశి పారణజేసి శక్తిననుసరించి సుజనసత్కార మొనరింపుడటులగాఁ బంపనివారలు రాజుగారువిధించిన శిక్షకు బాత్రులగుదురు.

(ప్రజలట్టులనేకాదశీవ్రతమాచరింపుచుండిరి. భూవిభుండు దశమి నాడేకభుక్తమొనరించి యేకాదశినాడు నిరాహారుడై)

రుక్మా—మంత్రిసత్తమా ! మనభజనమందిర మేరీతినున్నది ?

మంత్రి—చిత్తము చిత్తము.

సీ॥ నిజమైనభక్తిచే భజనగావింపువారొకచోట గాయకులొక్క చోట । కోరినమృత్తాయిదీరు మార్దంగికులొకచోట వైణికులొక్కచోట । లయదప్పకుండ తాళముసేయగల్గు వారొకచోట సద్యోగులొక్కచోట । కడుభక్తి గుణగుణవాక్యములాడు హరిదాసులొకచోట పండితులొక్కచోట॥

గీ॥ కడుముదమ్మునగూర్చుండ నడుమదైవ
పటమునొక్కటి లక్ష్యముంచుటకునిల్పి
చెఱుకు పాలు ప్రసాదముల్ సిద్ధపఱచి
మీకొఱకుజూచుచున్నారు మేదినీశ ॥

రుక్మా—మంచిది నేను వచ్చెదను. (అనిభజనకూటమ్మున ప్రవేశించి)

ఖిల్హా - ఆదితాళము

దేవా! నేవర్ణింపగలనా దేవ ॥ దేవ॥
నీవాడగదా భవాబ్ధినీరజాల ॥ దేవ॥
నిన్నునమ్మినట్టివారికోరిక । నెరవేర్పుదువందురు పెద్దలు ॥ దేవ॥
ఈవెరాజసమున బ్రహ్మవై సృజియింపుచుందువెల్ల విశ్వము
నీవె సాత్వికమ్మునహరివై దయనేలుచుందు వఖిలజీవుల
నీవె తామసమునరుద్రుండవై । యాల్గింతువు సకలలోకముల్
గావున నీమహిమంబు వర్ణింపగలనే బాలాజిదాసుడైన ॥ దేవ॥

హంసధ్వని త్రిశ్రగతి.

అర్పించెదగొనుమయ్య మహాప్రభో! ప్రభో ॥ అర్పి ॥
కర్పూరధూపదీప కనకపుష్పములనే ॥ అర్పి ॥
నారికేళ ఖర్జూర పనసకదళీఫలముల
నారుచవులనొప్పు మంచిపదార్థములను నీకునే ॥ అర్పి ॥

విడియము కరుగంధము నవీనవస్త్రముల్
దడయక శ్రీబాలాజీ! దాసావన నీకు నే ॥ దర్పి ॥

(ఈచందమున హరినిభావించి ద్వాదశిపారణగావించి)

రుక్మాం—సచివోత్తమా! పురజనులస్థితియెట్లులున్నది?

మం—నరనాథాగ్రణీ!

తో॥ ప్రమదంబున శ్రీవైష్ణవులను పారణకొరకై పిలిచెడివారు
కమలనాభునకు భక్తితో నుపహారములు సమర్పించెడువారు
అరుగులపైగూర్చుండి హరికృతుల । ననురక్తినిఁ బాడెడువారు
నిరుపేదల బంతులుసాగించి । నెనరున నన్నంబిడువారు ॥

వ॥ ఈతెఱంగున సంతోషాన్వితులై యున్నారు

రుక్మాం—మహాసంతోషము.

ఆనందభైరవి- ఆదితాళము

రమారమణననుగాచుటకిది మంచిసమయమురా॥ రమా॥
సుమాస్త్రజనక నీసమానులేర దితి
కుమారహరనుతసమీర్చ. కుమార ॥రమా॥
మురా, నికసికరా, నుకపరా, లోకగుమనికొనియాడు
దురా, కుధరధరా, విహితవిదార పరాఙ్ముఖతయేల తండ్రి॥ర॥
సదా, నీదుపదాంబుజముల దా, పున ననుజేర్పుము బాలా
జిదా, సపరదా, దయగనుదా, మోదర మదారి విదార, ॥ర॥
(ఇట్లు హరిభక్తిపరాయణుండై యనేకకాలము ద్వాదశీవ్రత
మును సమస్తప్రజలుందాను నాచరించుచుండ)

గీ॥ శ్రీకరంబగు నేకాదశీవ్రతమ్ము
సంతతము భూపుడురుభక్తి సలుపుచుండ
ప్రణుతికెక్కిన యష్టసంపదలచేత
రహిఁ బ్రకాశింపుచుండె నారాజ్యలక్ష్మి

(నారదుఁడు ప్రవేశించి)

ఝంఝూటీ—త్రిశ్రగతి.

1 ఆనందమానంద మానందము బ్రహ్మానంద మానంద
మానందము ॥ఆనం॥

2 స్వానుభవమున బ్రకాశించుచున్నతి వి। దానించి దేవిని
ధ్యానించుటేని ॥ధ్యానం॥

చ॥ కనుఁగొనరాతియందుఁగల కప్పకు, నాడుల గర్భగోళమం
దున వసియించుబిడ్డలకు దోఁచపుటన్నము మంచిగాలి జీ
వనము నొసంగి సంతత మపారముదమ్మున బెంచు దేవదే
వుని గనుభక్తితో హృదయపుష్కరమందిడి వేభజించుటే॥యా॥

నింకుపట్టుదలతో । రేయుంబొనుగనుమ
వంకవెన్నెలరీతి । నుండు జ్యోతినిజూచు ॥టానం॥
తనకుఁగలిగిన । దానితో సంతృప్తి
గాని జాలాజీవి । గోయయూడుటే వర ॥మానం॥

(ఇట్లు భజియింపుచు నారదుండు యమలోకమ్మున బ్రవేశించిన)

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN

యము—మునికులచంద్రమా! నమస్కారము.

నార—మార్తాండాత్మజా! కళ్యాణము.

పూరి — రూపకము.

జముడా! నీతతముడా! ॥జము॥
సమరవిక్రముడా! శివసముడా! ॥జము॥
వింతదోచుచున్నది నీ। వీడుమూడ నేడు మ
రంతపాపులచేసిండి ని। రయము నుండెనాడు
కొంతమందియైన నరక। కూపమునంగానరాదు
చింతలేదేసికు బాలా। జీవరద సుభక్తవియుక్త ॥జము॥

యము—— శ్రీరాగం — త్రిపుట.

నారదా! సంగీతకళావి। శారదా! విన్న వించెదవినుమో ॥నార॥

భూరథభజనపవిత్ర । శారదనీరదాభగాత్ర ॥నార॥
క్షితిలో రుక్మాంగదు డా॥న్నతమాడక యేకాదశీ
వ్రతము జేయుచుండుట నా॥గతినందరాచరించి
సతతము బాలాజీ వరమని । సత్కటాక్షుపూజించి స
ద్గతికిబోవుచుండుట నేనతి॥కుతుకమ్మున నింటనుండుపోయిగ॥నా॥

నార—(నవ్వుచు) ఏమిచిత్రమేమిచిత్రము.

ఉ॥ తలపగమద్యమాంసముల దట్టముగా భుజియించి వారకాం
తలవలలందుజిక్కి తమద్రవ్యము భామల వెచ్చపెట్టి పి
ట్టలను మృగమ్ములం దునిమి డంబును జేయుచు మూర్ఖచిత్తులై
యిలజరియించు నేలమగ లేడ యదార్థము లేడ నంతకా!॥

యము—మునిసార్వభౌమా!

గీ॥ మున్నుగలసూర్యవంశపు మన్నుతేడు
లిట్టియిడుములజిక్కిన నెన్నడైన
కల్లబలికిరెయిప్డు రుక్మాంగదుండు
దబ్బరలువాగుటకు బట్టితలపుమాను॥

యమనారదుల సంవాదము.

ఖరహరప్రియ_ఆదితాళము.

నా—ఇంతమాత్రమున్న దృష్టి గాను
అంతకా! తగునిదర్శనమీయక నాకు ॥నిం॥
య—మౌనినాథా! నామాటవినుము
మౌనవేంద్రునకు కడుబుద్ధిమంతుడనుసుమ్మ ॥మౌ॥
నా—మాటలేల సందియమ్ముదీరెడు । మాకుకంబరయము లేనిచో నీ
మాటలెల్ల బూటకమ్ముగా నా॥ మదినెంతుజుమ్మా లెమ్మ॥యి॥
య—కలహామేల మీకునాకు స॥ త్యలోకంబుకడ బాలాజీ నేలిన
జలజసంభవుని బ్రార్థించిన మీ॥ సందియమ్ము తీరగలదు॥మౌ॥
(అని యిరువురు సత్యలోకముసం ప్రవేశించి)

యము—ఓ వాణీహృదయపంకజభాస్కరా!

తే. అల రుక్మాంగదుఁడనృతమాడఁడని । పలుకనద్దానివిన
కలహభోజనుఁడు నేఁడు నన్ను మీరా । కడకుఁగొనిదెచ్చెను గనుక
అడుగుదమ్ములకు వందనశతమ్ము । లర్పింతు నబ్జజాత
జడదారికిగలసందియమ్ము ని । వ్వుడుదీర్పు మోవిధాత

బ్రహ్మ—(నవ్వుచు) ఆత్మజా! అంతకునకెంత శ్రమయిచ్చితివి. రుక్మాంగదుని సంగతి దెల్పెదవినుము:

ఉ. ఆతఁడు దానశీలుఁడు దయానిధి దీనజనావనుండు శ్రీ
నేతపదాంబుజాతముల నెమ్మదిఁగొల్చెడువాఁడు సజ్జన
వ్రాతముగన్న సద్వినయభావముఁజూపెడువాఁడు గాన నా
భూతలనాథుఁడేగతిని బొంకునో యారయుమో ప్రియాత్మజా.

నార—(నవ్వి) జనకా! మీపల్కులు వింతగదోచుచున్నవి.

తే. అత్యుగ్రులు భూపాలురు నిత్యా నిత్య వివేకులుగారు
సత్యము నెంచరు ఘోరకృత్యములు సలుపుచుంద్రు పలుమారు
అమితమ్ముగ సారాయిమాంసముల నాని ధనమదముచేత
సుమశరుబారికినోడి పరస్త్రీసుఖము గోరుదురు ధాత
కనుక రాజులేడ సత్యమేడ కాదంటివేనిజనక
యనుమానముదీర్పఁదున్నచో నేనైవనమ్మ నంతదనుక.

బ్రహ్మ—సరియే నీయనుమానము దీరుమార్గమూహించెద.

(మోహినీదేవిని సృజింపనయ్యంగన)

మోహి—బేహాగ్ - ఆదితాళము

అజా! యానతిమ్మానను బుట్టించిన కారణమే మోప ॥ద్మజా॥
సుజనవ్రజవృజిననిరాసా । శుంభద్బాలాజీ నాభీరాజీ ॥వజా॥
ఓ వాణీ వల్లభ చూడు నే।గావింపవలసినది నేడు
సావధానముగ దెల్పుము దాని । సవరణజేసెద బొల్పుగ ॥వజా॥

బ్రహ్మ—అమ్మాయీ! మోహినీదేవి!

తో. ఘనరుక్మాంగదు డన్నృతమాడడని।యనగ నారదుడు నమ్మ
నని యనుమానముదీర్పమనగ నే । నినుబుట్టించితినమ్మ
కానసీవు ధరణీపతితిలకుని ।గాంధర్వమునఁగ్రహించి
మానికిగల యనుమానము దీఱుపు।మాయమ్మా!యూహించి

మోహి—యదుకులకాంభోజి - ఆదితాళము.

ఇటువంటిపనికైన నన్నీగతిబుట్టించుట బుద్ధిన్యాయ్యమని
తోచెనా? అయ్యోనాతండ్రీ
జటిమనమునగల సంశయనివృత్తి
నెటులనే జేయగలనో అయ్యోనాతండ్రీ! ॥యి॥
భూపతిచేత నేబొంకించినచో । బాపమునాకబ్బదే నాతండ్రీ
నీపుత్రికనై యీగతి సల్పుట । నీతిగాదు మతియొకమార్గమ్మున
బాపుమతనియనుమానము బాలా । జీ పాదమూన
యీ పని నే బూన నిటు॥

బ్రహ్మ—అమ్మా! నీవట్లుసందేహింపవలదు.
మ. సతతంబున్నదుభక్తితోడ విధిశాత్మానాధుడేకాదశీ
వ్రతముల్ సల్పుచు సత్యసంధుడయి కాలక్షేపముం జేయువా
డతడే నిన్నువరించె నేని చిరసౌఖ్యంబిచ్చు వైకుంఠముక్
ధృతిగైకొందువు దీనిమూలమున సందేహమ్మునిర్మూలమా
యతికిన్గావున మాటనమ్మి చనుమా యబ్జాతపత్రేక్షణా॥

మోహి—చిత్తము మీరానతిచ్చిన తెఱంగునగావింతు.

బ్రహ్మ—నారదా! మోహినీదేవి మందరాద్రితీరమ్మున పంచముఖ
తాండవేశ్వరుండనుపేర వెలసిన స్వర్ణలింగమును బూజింపుచుం
డు నీవేగి రుక్మాంగదునొద్దబ్రవేశించి నీనేర్పున నారాజపుంగ
వుని మోహినీదేవియొద్దకుదోడ్కొనిపొమ్ము.

నార—మహాప్రసాదము. తమరానతిచ్చినగతి గావింతు.

మోహిని—(మందరతీరమ్మునంగల స్వర్ణలింగము నవలోకించి)

మోహన - ఆదితాళము.

పురహార నీపదములనెరనమ్మితి ॥ పుర॥
పరమదయా కర । భక్త వశంకర ॥ పుర॥
నీ, దరి జేరిచి ననుభవనీ రధివే దాటింతువ
ని, రజనీకర శేఖరనీ, దయ నాపై జూపుదువని ॥ పుర ॥
మురదా, నవరిపునుత శారద । శరద, సమశరీర విదళిత
ద్విరదా, సురబాలాజిదానవరదా । స్మరహార వినీలకం
ధరదా, తాయణీవరా! నను బిరాన, గనికరాన గను
పురాణ, పురుష భక్తజనహర్ష విధాయక,
తకదధిగిణత, దధిగిధత, గిణత ॥ పుర॥

(అంత నారదుండు మారువేషమున)

నార—ఓ రుక్మాంగదభూవరేణ్యా! నా పేరు గాయకశిఖామణి. భవద్దర్శనమునకై వచ్చితి.

రుక్మా—మంచిది మీవిద్యాకౌశలమ్మును వెల్లడింపుడు.

నార—చిత్తము. (వీణమీటుచు)

గౌరీమనోహరి—ఆదితాళము.

కావరావదేమిరా నా సామి ॥కావ॥
ధీవరాత్మవర్తి । భావభవమూర్తి ॥ కావ ॥
ఆదిశేషశాయి । న్యాయవర్తనుల
నాదరింతువని । వేదవేత్తలగు శ్రీ
బాదరాయణను । తాదులు పల్కిన
గాధలునిజమైన దయ న్బాలాజీ! ॥ కావ ॥

రుక్మా—ఓ గాయకశిఖామణీ! మీపాటనాలకించినంత నెనలేని సంతసము గలిగియున్నది మాయాస్థానమునందుంచ నిచ్చగలదు సమ్మతమేనా?

నార—దేవరవారిదయ గలదేని యుండుటకు సంశయము లేదు కాని మందరతీరమ్మునంగల పంచముఖతాండవేశ్వరుండను నామాంతరముగల స్వర్ణలింగమును బూజింపదలంచి వచ్చుచుండ మీ దర్శనలాభము గలిగె. మీయాస్థానగాయకునిగా నియమించితిరి. నామనోరథము తీరదయ్యె. పదిదివసమ్ములు సెలవొసంగితిరేని నాసంకల్పము దీర్చుకొనివచ్చెద ననుగ్రహింపుడు. మీరు నను బ్రోవఁదగినదే. పిమ్మట దేవరవారిచిత్తము.

రుక్మాం—మంచిది నేనువచ్చెద (అనియిరువురు వెళ్ళుచు.)

రుక్మాం— (ముందుముందుకుజని కేలంజూపుచు)

సీ॥ తొగరువాతెఱదాని తూపుచూపులదాని మిసమిసలాడు నెమ్మే
నిదాని। నిడుముక్కుగలదాని నీటుచెక్కులదాని నవసంఖ్యవం
టి కర్ణములదాని। ముద్దుమాటలదాని మోముచందురుదాని
తమ్ములనేలుపాదములదాని। సొగసుబొమ్మలదాని సోగకన్నుల
దాని లతలనేలెడి బాహులతలదాని

గీ॥ ఇరులసిరులను దోలు పెన్నెరులదాని
చూడ నింపుజనించు కంచుకముదాని
తగునగల్ దళ్కు చీర మేనగలదాని
గాయకగ్రామణీ అదే! కనుము కనుము॥

నార—దేవరా! చూచితిసి దీని జగన్మోహినియనదగు.

రుక్మాం—(మోహినినిజూచి) తలోదరీ!

చ॥ చక్కదనాన వేల్పుదొరసానులు నీసరిరారు లేమరో
మక్కువతోడ నేడు పలుమారులు మాధవు బాడుచుంటివే
యొక్కడజన్మభూమి మగడెవ్వడు బందుగులేడ గన్నవా
రెక్కడ నీయరణ్యమున కెందుకువచ్చితివో వచింపుమా॥

మోహి— హిం॥ కాఫి - ఆదితాళము.

భూపా! మార్తాండవంశప్రదీపా! కనుమాయిటువినుమా ॥భూ॥

నాపేరు మోహినీదేవియమ్మండ్రు । నలినసంభవుని
యనుగుబిడ్డనో ॥భూ॥
మగడులేడు నాకునింతవరకీ । మగువలెల్ల నాదు చెలిమికత్తెలు
మిగులసంతసంబున విహరింపుచు । పగలు రేయి గడుపుచుంటి
నిచ్చట ॥భూ॥
నాకుజనకుండీ గహనమ్మున బాలాజీనేలిన తాండవేశ్వరుని
బూజించిన నిత్యానందపదవి । వేడుకొందువనంగ వచ్చితిని॥భూ॥

రుక్మా— (మోహినీదేవినిజూచి మోహ భ్రాంతుండై)

ఉ॥ నీ నెరనీటు నీ సొగసు నీరసికత్వము నీ విలాసముల్
నీ నవమోహనాకృతియు నీయెలప్రాయము నీదు గానముల్
నీ నయభావముల్ కరుణ నీగుణభక్తియు జూడ చిత్రమో!
మానవతీలలామ! యనుమానము బాయగ నాలకింపుమా॥

ఝుంఝూటి - ఆదితాళము.

చూపునామీద నోచిన్న దానా! దయ ॥జూపు॥
పాపిమరుడు నేడు పూవు । దూపు లేయుచున్నాడు ॥చూపు॥
కద్దు కడుసుఖమ్ము నా కడకు వేగరమ్ము ।
ముద్దులు గైకొమ్ము కావి । మోవినొక్కనిమ్ము దయ ॥జూపు॥
కపటవృత్తి మాని నీ । కౌగిట నన్బూని
కృపనేలుము రాణివీ । విపుడపుడుగాని దయ ॥జూపు॥
జాలమేల బాలా! సర । సకురా నన్నేల
తాళజాల బాలాజీ । దాసుడ నీవేల దయ ॥జూపు॥

మోహిని— ఆనందభైరవి - త్రిపుట.

మగవారి నమ్మరాదు । జగమున నపవాదు వి
ధిగవచ్చు దబ్బరగాదు సం । దియము లేదు ॥మ॥
మగువలొకప్పుడు రమ్మని స్వయ । ముగ బిలిచిననిరాకరించి
తగువారిలో నగుబాటులకెడరామగునట్టుల చేయుదురు
కలనైన ॥మ॥

బింకముతోనున్న । పంకజాక్షులగన్న నే
వంకనైనగాని వారి । వశము జేసికొని
యంకమందుజేర్చి వారి । యవసరంబు దీర్చికొని
చంకవేగ దిగి పొమ్మందురు । సార్వభౌములైన
బాలాజీయైన ॥మ॥

రుక్మా— హిం ॥ గౌడి—ఆదితాళము.

ఏలవే బిగికౌగిటలోనన ।న్నేల॥
వాలుగంటి పూల । పాన్పున జేర్చిన ॥న్నేల॥

అనుకంప వీడి । యసమ సాయకుడు
ననుబాధింపుచు । న్నాడే యన్ను మిన్న ॥యేల॥

అరమరలేల రా । జ్య మంతయు నీ
పరము జేసెద మారు । బారి నోర్వ జాల ॥యేల॥
పలికి బొంకుటలేదు । బాలాజీపాదమాన
కలహంసగమనా న । న్గామశాస్త్రవిధి ॥నేల॥

మోహిని— ఖమాచి—ఆదితాళము.

ఏల యిట్టి మోహము భూ । పాల తిలకా! ॥యే॥
చాలు చాలు దొంగవలపు । తాళు తాళు మా ॥యే॥

గరితమిన్నలజూచి । కను ముదమున లేచి
నెరపుచుందురు ప్రేమ । నిలయము జేరుదాక
తరువాత నా పిలువగ నూతన నూతన స్త్రీలకై
మరలిపోదు రోరమోములిడి మగ । వారల
నమ్ముట తప్పు కడుముప్పు ॥యేల॥

నా మాట మీఱనట్టి । నరుని కరము బట్టి
మామక వ్రతమట్టి । మగనిగూర్చుటకునై
కామించి బాలాజిని । ప్రేమించి నట్టి దేవుని
నేమముతో సేవింపుచుంటిని।నీ వెక్కడ సత్యమ్ము లెక్కడ॥ యే॥

రుక్మా—అంగనా! నీ మాటలుకడుచిత్రములుగ నున్నవి.

చ. ఇనకులమందుబుట్టి నుతికెక్కిన రాజులు కల్లలాడుటల్
వినికనియుంటివే యిట నవీనపు మాటలు వింటినక్కటా
చనదిటులాడ శంకరుని సాక్షిగ బల్కుచునున్నవాడ జె
ప్పిన గతి సంచరింతు మురిపింపక కోరిక దీర్పు మంగనా!

మోహి—మార్తాండ వంశప్రదీపా!

తో. నా యాజ్ఞదాటననుచు నేడీ పినాకినెత్తిపై ముందు
చేయియుంచి యొట్టుబెట్టుమటుపై। జేదామర గైకొందు.
(అనివిని రుక్మాంగదుడు స్నానంబుగావించి శివునిభావించి)

తో॥ హరుని యడుగుదమ్ములాన విను నీ। యాజ్ఞదాట గజయాన।
అరమరలెందుకు నను నీ కౌగిట। నాదరింపుము బిరాన॥

మోహి— ఖమాచి—ఆదితాళము.

మంచిదిలే సార్వభౌమా! ॥ మంచి ॥
పంచముఖేశ్వరుని చెంత గాంధ। ర్వమున గ్రహింపుము
గమనింపుము ॥ మం ॥
ఆడి తప్పననుచు బల్కి పెట్టిన। యానవిజంబేకదా మనోరథ
మీడేరినదింక సంశయము। నీ కేలతలప తేజా! రాజా!॥మం॥
భానువంశజాతులు బాలాజీ। పైబ్రపత్తి వీడక బొంకాడక
మాననీయులై కాలముగడిపిన।మాటలు మునువింటిగంటి॥మం॥

(నేలదూర పరమహర్షంబున స్వర్ణలింగమును సమీపించి)

ఆనందభైరవి - ఆదితాళము.

లింగా! నను గావర వృషభతురంగా! ఘోరపాప పవనభు
జంగ భస్మాంగ సాగరనిమంగ ॥ లింగా ॥
మంగళాంగమాని హృదయపద్మప।తంగ కర్వతాత్మజాధిపా! భు
జంగభూష పురదానవగర్వవి। భంగా! భక్తావనాంతరంగ॥ లిం॥
రారా శతకోటి మన్మధా। కార భక్తమానవ మందారా

మేరుధారుణీధర । ధీర
నీరజనయన నీవరచరణ నీరజము మదిని, సమ్మతిని
నీరజారిశేఖర రిపుభీకర । వారణాసురాదిదనుజ గహనకు
ఠార వేదసార సకలజీవా । ధార సంసార భారవిదూర! లిం॥
వాడా యింక నైన నీదయ । రాదా పరిపాలితబాలా
జీదాసా! నిను నమ్మి యుండలేద యు
మా దయితవినుమా దయనుగను । మా। వలదనుమా నమిక
బీదలపై కనికరముంచి న్యాయ । వాదులై సంసార సాగరము
నీదువారు నీదుదయకు బాత్రు। లవుదురందురోదయాసముద్ర।

(ఇట్లు వినుతించి మోహినిదేవిని గాంధర్వమ్మున బరిగ్రహించి)

రుక్మా—మదీయహృదారామసంచారిణీ! మోహినీ! చూడుము.

ఉ॥ తమ్ములనేలువాడు కుముదమ్ములకుంబగవాడు జక్రవా
కమ్ములదార్చువాడు నరక ప్రభుమందుల గన్నవాడు కా
లమ్మును దెల్పువాడు తిమిరమ్మును జిమ్ముడువాడు భక్తవ
ర్గమ్మును బ్రేమతోడగను గాములఱేడపరాబ్ధిలోబడెన్ ॥

దేవీ! అల్లదె కనుంగొనుము.

ఉ॥ నల్లనివన్నె మిన్నరపునం దెలిరిక్కల మల్లెమొగ్గలం
జల్లి తమీసరోజముఖి నాథునిరాకకు వేచియుండగా
మెల్లన పూర్వదిక్సతి తమిస్సరవేరిచి తత్క్షణంబ జా
బిల్లి యనూనరాగమున బ్రేయసితో విహరింపుచుండుటల్ ॥

మోహి—వల్లభా! నన్నీదోషాకరుండెంత బాధింపుచున్నాడు.

రుక్మా—దేవీ! యోర్చుమీనీరజారాతిబింకంబణగింపప్రయత్నించెదను.

(కొక్కోకశాస్త్రవిధి నిర్వురు సంతోషాయత్తచిత్తులైయుండ)

సీ॥ జక్కవకవమీద జుక్కలుపదిదోచె నద్దమ్ముపై నెక్కులట్టె లే
చె। అలదొండ మల్లిమొగ్గల సందునందాగె మీనులమీద తు

మ్మొదలుజోగ । అరటిబోదియల తామరతూండ్లుబంధించెపాము
చీమలమీద బవ్వళించె । అవని యిట్టట్టుల నల్లాడగాజొచ్చెనింగి
నితాబేళ్ళు నిగిడిపోచ్చె॥

గీ॥ అద్రిశిరములు పెసరకాయలకులోంగ
చలువవేనిలో నల్లమచ్చయుగరంగ
రుచిరచూర్ణకుంతలవీధి రూపణంగ
ఱేడు మోహినితో జతగూడినంత॥

రుక్మా—బ్రహ్మమానసపుత్రీ! అదిగో విలోకింపుము.

చ॥ ఇలనుకుమద్వతీసతి నిజేశునితో సుఖమొందుచుండ న
ప్పడతినిజూచు తమ్మిచెలి వల్లభుడుండిన నెల్లసౌఖ్యముల్
గలుగకపోవునేయని మొగమ్మునువంచి గృశింపనత్తరిన్
దొలిదెస నాదివాకరుడు దోచె నిజాంగన సంతసిల్లగన్ ॥

కావున నిజమందిరమలంకరింతము.

మోహి—దేవరవారిచిత్తము.

(భార్య వెంటనంటిరాగ నిజపురముజేరి)

రుక్మా—ఆత్మజా! ధర్మాంగద। యీమె బ్రహ్మమానసపుత్రి. పేరుమో
హిని. గాంధర్వమునగ్రహించితి, నీకు బినతల్లిగావున నొక్కయు
చిత సౌధమ్మున నుంచుము.

ధర్మా—మహాప్రసాదము మహాప్రసాదము.

(పినతల్లికినమస్కరించి యొకరమ్యసౌధమ్మున నామెనుంచెను.)

రుక్మా—పట్టపుదేవీ! సంధ్యావళీ! నేను మందర తీరమ్మునంగల స్వర్ణ
లింగమును దర్శింపనెంచి యచ్చోటికింజని చెవులపండువుగబాడు
చున్న విధాతనందనయగు మోహినిదేవిని మారుని బ్రేరేపణ
మున చెప్పినయట్లొనర్తునని ప్రమాణముజేసి గాంధర్వమ్మున

స్వీకరించితి నొకనియమసమైన నామెను విడిచియుండ వీలులేదు గాన నీవింకొకరీతినాలోచించక నాముద్దు చెల్లింపుము.

సం—నాథా! తమచిత్తమాయెదయ యెట్లున్న నుసరియె?

గీ॥ మగడు వేరొక్క కాంతను మరిగి రతుల
నలుప నిజ కాంతజూచిన సైపవలయు
అటుల జేయక వ్యతిరేకమైన దాని
యముడు దండించునని పెద్దలనుట వినమె॥

(అని సంధ్యావళి నిజమందిరముజేర నీమెచెలికత్తె కుముద్వతి)

కుము—అమ్మా! సంధ్యావళీ!

ఆ॥గీ॥ నగలనీయవచ్చు నాణెంబులీవచ్చు
బలిమినీయవచ్చు ప్రాణమైన
నన్య కాంతతోడ నధిపుండుగూడిన
జూచి యోర్చుటెట్లు సుందరాంగి.

అమ్మా! నీవుగనుక శాంతించితివిగాని మాలోటివారమైనచో నెట్లు జేయవలసియుండునో యట్లుగావింతుము.

సం—(మిగులరోషముతో) కుముద్వతీ!

కమాచి - ఆదితాళము

సరిలే! నెచ్చెలీ! సరి సరి॥
తరుచు యిటువంటిమాటలు నాచెవి ! జొరనీయవద్దు
మోసమ్మొకద్దు సరి॥
మగడేగతిదిరిగిన దిరుగ నీ । మని సేవయె స్త్రీలకు మోక్షమె
నగుగావునబాలా జీదాను తెలుసుగుదురు దీనిమరుగునికనరుగు॥ సరి

(కఠినముగాజెప్పిన మంచిది దీనిపనిపట్టెదనని మోహినిచెంతకేగి)

కుము—అమ్మా! బ్రహ్మమానసపుత్రీ! లోకములో మగరాజులెందరినో చక్క బెట్టెదరు. నీవు మాయేలికను వశపరచుకొని తనము

ఖమేచూడనీయలేదని యెంతయోనిందింపగవిని మనమోర్వక వచ్చి విన్నవించితి.

మోహి—(నవ్వుచు) సంధ్యావళీ సాధ్వీమణి. నన్నేలనిందించును? ఈమె దేవితో నేదియోచెప్ప నామెకోపించినందున నాకోపమునకు బాత్రురాలగునట్లు జేయందలచి వచ్చియిచ్చకములాడుచున్నది గాని దీనిమ్రుచ్చుపు గానంపించి సంధ్యావళిశాంతస్వభావమును లోకమునకు వెల్లడిజేసెదను. (ప్రకాశముగ) రుక్మాంగదా!

ఉ॥ ఏవిరిబోణి నన్ను నుట లెందులకో తనదానుజేసె నాకేదోవలపింప నేర్పెరుగదో తనకౌగిటలోన నుండగానోవిదిశావనీప! దయయుంచితురమ్మని బల్కి హస్తముజీవముబట్టి నావిడిది జేర్చితినా! సరసీరుహాననా!

(అని కుముద్వతినిబంపించి)

మోహి—రాజా! మీపట్టంపుదేవిచే నుపచారములు జేయంచుము.

రుక్మా—దేవీ! నీయిష్టానుసారము గావింతును. (అని భార్యదరి కేగి)

రుక్మా—దేవీ! సంధ్యావళీ! నీ చేబరిచర్యలందను ద్దేశించి నన్నుగోరినది మరియొకరీతినాలోచింపక నాముద్దు చెల్లించుము.

సం—మహాత్మా! తమకిష్టమయినయెడలసందేహమేమి? (అని మోహినిదేవిని సమీపించి) అమ్మా! బ్రహ్మమానసపుత్రీ! మీకునుపచారములుచేయవలసినదిగా భర్తయాజ్ఞయయినది.

మోహి—సంధ్యావళీ!

సీ॥ మేము లేవకమున్న నెలతరో గోర్వెచ్చగా కాగులోనీళ్ళు గాచవలయు । లేచి స్నానంబాచరించువేళకు పంచభక్ష్యాన్నములు సిద్ధపరచవలయు । సాపాటుగావించుసరికి కర్పూరంపు విడియమ్మొసగి పక్క వేయవలయు । పక్కపైబవళింప పాదయుగ్మముబట్టి పీనవ చేబూని విసరవలయు।

ANDHRA ... LAM ...

గీ॥ మాకునిద్దురబట్టిన బైకిబోయి
సందసడుటముందుగా నిందువచ్చి
మిక్కుటంబగునక్కట దక్కుపనులు
బాగుగాదీర్చి యింటికి నేగవలయు॥

సంధ్యా—అటులనేగావింతు (అని చెప్పినట్లు జేయుచున్నంత నేకాదశీవ్రతమాచరింపుడని చాటించినధ్వని రాజువిని పక్కనుండి లేచియొకచోటజేరి)

రుక్మాం— తోడి - ఆదితాళము

కడతేరరాదా మనస ॥కడ॥
గుడికొన్న నారు। గురిదొంగలను
సడలించిమారి - యడుగులనమ్మి ॥కడ॥
ధనధాన్యములు। దారపుత్రాదులు
వెనురారుబాలా।జిని నెరనమ్మి ॥కడ॥

మోహి—ప్రియుడా! నూతనచర్య గానవచ్చుచున్నదే!

రుక్మా—ప్రాణసఖి! చిరకాలమునుంచి యేకాదశీవ్రతమాచరింపుచుంటిని గాన రేపు దానినాచరింపదలచితి.

మోహి—రాజరాజా! రెప్పపాటైన మీప్రక్క బాయజాలనిదానను మూడుదినమ్ములెట్లు విడువగలను గావున నాచరింపవలదు.

రుక్మా— హిం॥ భైరవి - ఆదితాళము.

ఇటువంటిపట్టుదల యేలనె? నీ కబలా! ॥యిటు॥
కుటిలాలకలుభర్త। కోరినచందమున
నటియించిన పెద్ద లా।నందింతురుజుమ్మా ॥యిటు॥
ఎవరైన మంచిపనికి। హెచ్చరింతురు గాని
కువలయగంధీ। చెడ। గొట్టువారలుందుర ॥యిటు॥
నిన్నువిడనాడి పర। నీలవేణుల గూడిన

నన్నునిందించుటది । న్యాయముగాని ॥ యిటు ॥
పరిపాలితబాలాజీ । పాత్రివయ్యు నీ
వెరుగని ధర్మాధర్మము । లెందుగలవో చెప్పుమా ॥ యిటు ॥

మోహి — బేహాగ్ - ఆదితాళము.

చాలుసిటులనుట మీకున్యాయమా? క్రాయమా? ॥ చా ॥
ఆలోచించుముదూరముగా భూపాలా చూడు
నాతో యేమంటివో నాడు ॥ చా ॥
చెప్పినయట్లుగావింతునని నాతో । జెప్పి యానబెట్ట లేదాయాడి
తప్పటలిది మర్యాదవ్రతము
నప్పు బూనిననొప్పు జట్టుదప్పు ॥ చా ॥
వ్రతములెల్ల సంసారులకుగాని మీ।వంటిరాజులకు గాదు
క్షితినాయకులనంతేమంతు యమ।శిక్ష బాధింపకపోదు భూ
పతితిలకా! రాజ్యాంతేనరకంధ్రు।వంబను మాటవినలేదు! ప్ర
స్తుతసౌఖ్యమనుభవింపక యెన్నడో । సుఖమబ్బునని యేదు
ర్మతులనిరో యదినిజమా పా।లితబాలాజీ నీదు సూ
నృతమునకుమెచ్చగలడాడిన।గతిని నాతోడగూడుచూడ నేడు ॥ చా ॥

వ॥ వ్రతమూపుడు పరిగ్రహించుటకు మున్నే మని చెప్పితిరి.

క॥ బొంకిన బున్నెముదఱుగును
బొంకినచో గీర్తికాంత పోరిపోరిబోవున్
బొంకిన నిడుమలుగలుగును
బొంకెన్నడు బలుకరాదు భువి నెవరైనన్ ॥

క॥ వ్రతములు దీర్థాటనములు
స్తుతియింపగ దగిన రాజసూయాదులు స
ద్గతినీయవెన్నడల సూ
నృత మొక్కటిదక్క వినుము నృపకులదీపా! ॥

వ॥ మఱియు బరిణయకాలమ్మున మీకీవ్రతములు గలవని చెప్పితిరా?
నన్నంగభవబారికినప్పగించ నేల? చెప్పినరీతి గావింపుడు.

(రుక్మాంగద మోహినీకాంతల సంవాదము)

ఫీల్వ - త్రిశ్రగతి.

రు—పడతిమిన్న! వినుమా యీ । వ్రతము సల్పుమనుమా ॥ పడ ॥
విడువరానిదీ వ్రతమ్ము । వినుమా దయగనుమా ॥ పడ ॥
మో—చెప్పినచందమున జే । సెదననుచు ముదమున
నప్పుడనగ లేదా యటులాచరింపరాదా? ॥ చెప్పి ॥
రు—వినుము దేనినైన గా । వింతు జలజనయన
అనుమతి నీవ్రతము సేయ । నాపుమా యసూయ ॥ పడ ॥
మో—వ్రతము మాటకేమి నీ । వాక్కులంతవిలునా? సూ
నృతముదప్పనంటివి । నీసుతునిజంపగలవ ॥ చెప్పి ॥
(రుక్మాంగదుడేమియు ననజాలక విన్నబోయియుండ)
ధర్మా—తండ్రీ! విన్నబోవనేల నా సవతితల్లి కోరిక నెరవేర్పుము.

ముఖారి - ఆదితాళము.

ఏమిభాగ్యమో నాతండ్రీ! ॥ యే ॥
తామససిరుల్మాల సత్యవాక్పరిపాల ॥ యే ॥
జ్వరపాండురోగాదులచేత మేను దొరగుటకన్న సూనృతవ్రతము
కొఱకు దేహముగూలిన బాలాజీవరదుని కృప
వచ్చునిక్కముగ ॥ యే ॥
వ॥ సూర్యవంశ సంభూతులు సూనృతమువల్లనేకదా వన్నెకెక్కిరి
మఱియు మహామహులందరాయాసములేని మరణము దైన్య
ములేని జీవనముకొరకేగదా ప్రయత్నించిరి. నేనెట్టినోము నో
చితినో యనాయాసమరణము తటస్థించనై యున్నది
(కొమరుని ధైర్యమునకు మెచ్చి చంపనుద్దేశించియుండ)

సంధ్యా—(సవతి కేల్గవబట్టుకొని) అమ్మా! బ్రహ్మ మానసపుత్రీ!

ముఖారి - ఆదితాళము.

ఆలోచింపుమా నాతల్లీ ! నే ॥ఆలో॥
7/347
యేలోకంబున నిట్టివింతగలద ॥యాలో॥
ఘనమొక్కని కేగద । మనుముచుంటిమి
తనయుని జంపించ । దగదు తగదు సుమ్మా ॥ఆలో॥
కడుపున నేనుగంటి । గంటను నీవుగంటివి
తడయక నాకుపుత్ర । దానమొసంగుము ॥ఆలో॥
నాకొడుకుగాడమ్మ । నీకొమరుడుజుమ్మ
లోకములో నిందలో మునుంగకుమమ్మా ॥ఆలో॥
మనకులముద్ధరింప । దనయుడొక్కడెజుమ్మ
విను మలనాడు మనకు । వీడె యాధారమమ్మ ॥ఆలో॥
తిరుగరాని భూములు । దిరిగి వీనినిగంటి
కరితమిన్నా! బాలాజీ । వరదుడెరుగుజుమ్మా ॥ఆలో॥

(ఇట్లుప్రార్థించిన మోహినీకాంత సమ్మతింపమిని)

సంధ్యా—నాథా! ఎంతబ్రతిమాలిన మోహినిదేవి సమ్మతింపదయ్యె నెవ్వారికి మున్ను పుత్రశోకము బెట్టితినో నిప్పుడనుభవింపవలసి వచ్చినది. శరీరము క్షణభంగురము కీర్తియే స్థిరమగునది. కావున దాని యిష్టానుసారము జరిగింపుడు నేనరిగెద.

సంధ్యా—పుత్రకా!

హిం ॥ భై ॥—రూపకతాళము.

నీకు నాకు గల ఋణమ్ము నేటితో దీరె నాతండ్రీ ॥నీ॥
శోకింపనేల యశోధనమే స్థిరమైనది ॥నీకు॥
ఆలతాంగిని బ్రార్థింప । నంగీకరింపదయ్యె
బాలాజీ వరదుని కృ । పారసమీగతిగలదు మనపై । ॥నీకు॥

సీ॥ కడుభక్తినుదయాన నడుగులపై జేతులిడినాకు మ్రొక్కువా
రెవరు కొడుక । నా యిష్టమారసి తీయని ఫలముల నెంచిపం
పించువారెవరు కొడుక । నోరారనమ్మాయనుచు బిల్చి వీనుదో
యికి మోదమిచ్చువారెవరు కొడుక । కొడుకు లెందరటంచు
కోమలులడుగ నే నలవారితోడ నేమందు కొడుక

గీ॥ నిండుముదమున తొమ్మిదినెలలు మోసి ।
బాధపడి, కని, నిన్నింతవాని జేసి ।
నాన్న! సవతి పాల్జేసితి నిన్ను బాసి ।
అకట యెట్లుందు నీమీది యాస ద్రోసి॥

ధర్మా—అమ్మా! సంధ్యావళీ!

ఉ॥ ఏడువకమ్మ నీసవతినెన్నడు దూషణ జేయకమ్మ సా ।
తోడజరించు బాలకుల దోరపు ప్రేమను జూచి నేనుగా ।
జూడగదమ్మ నన్దలచి శోకసముద్రమున న్మునుంగు నీ
కోడలిదుఃఖమాపు మిదుగో కొను నాకడసారిదండము॥

కుము—అమ్మా చంద్రరేఖా మీ పినత్తకోరిక దీర్పనెంచి మీ
మామగారు తన పుత్రుని వధింపసమకట్టియున్నారట

చంద్ర— అసావేరి — ఆటతాళము.

అయ్యయ్యొ నే నెంత । యదృష్టహీననైతి ॥ అ ॥
తొయ్యలినాకేమి । దోచకున్నయది ॥ అ ॥
మున్నెవ్వరికి యెడశా । పులు జేసియుంటినో
నన్నిట్టి యాపదలో । నలువ ముంచివేసె ॥ అ ॥
దుడుకు మోహిని మ్రొ । త్యువయ్యె నాపతికి
నడవిగాచిన వెన్నె । లయ్యె నా వయసు ॥ అ ॥
బాలాజీ వరదుడి । లీలగావించినా
డీలోకమున నున్న । నేమిలాభమింక ॥ అ ॥

సీ॥ మోము జూపుటకున్న ముత్తైదువలు రాగ వారి నెమ్మోము
లేవరు సగందు । విలువ సొమ్ములు వస్త్రములు చందనాదుల
నిక నెవ్వరిని దెచ్చియిమ్మనందు । పతులతో నా సాటి సతులు
ముచ్చటలాడుచుండగా జూచి యెట్లోర్చియుందు । పెండ్లి వేళల
సాటి ప్రియురాండ్రు దిరుగ నేపగిదిని జరియింతు వారిముందు ।

గీ॥ అక్కటక్కట యిటువిూద నంచులేని।
బట్టనెమ్మెననే నెట్టు కట్టుకొందు ।
మూడుపూటలు కలమాన్నము దినుదాన ।
నేకభుక్తమ్ము సేయుచు నెట్టులుందు॥

(రుక్మాంగదుడు పుత్రుని మోహినీదేవి యెదుటనిలిపి కరవాలమ్ము
చేబూని కంట తడి బెట్టి పురజనులందరు జూచుచుండ)

ఉ॥ ఓరి కుమార నిన్విడిచి యొంటిగ నేగతినుండు నక్కటా।
ధారుణిలోన నే బలికితప్పినచో నపకీర్తివచ్చునం
చారసి నాదుకత్తికిపు డౌదల దత్తము జేసి మోహినీ
దారుణవాంఛదీర్ప గడుధైర్యముతో సమకట్టినావహా।
మారశరీర! నీసరికుమారుడు గల్గునె యెన్ని జన్మముల్
కోరి హరిన్భజించినను కోట్లకొలంది ధనమ్మునిచ్చినన్।
నేరము సేయనప్పటికి నిన్వధియింపగ రాజనీతియే
కారణమయ్యె నాకర యుగమ్మెటులాడును పుత్రరత్నమా॥

ధర్మా—నాన్నా! మీరెంతయు విచారింపవలదు మీరెరుంగని ధర్మా
ధర్మములు గలవా? (అని హరినిభావించి)

ధర్మా— కాంభోజి—ఆదితాళము.

నీ దయచేతనే ధన్యుడనైతి దేవ ॥నీ॥
ఆదిత్యాసమతేజా! యాశ్రితకల్పభూజా! ॥నీ॥
సా, మిగాసంసా, రమనియెడిసా, గరమునను సంతతముండక

స, త్వరగనీస న్నిధికి, జేరస, మయమబ్బెనుస, న్మానిత బాలాజీ దాస ।

సీ॥ జనక పుత్రికతోడ సరససల్లాపము ల్గావించునాడు శృంగార రసము । నీరూపమునుజూచి కోరిశూర్పనఖ నిన్నాశ్రయించిన నాడు హాస్యరసము । పగవాని సోదరుండగు విభీషణుడు దరికి వచ్చిననాడు కరుణరసము । ఘనసముద్రముమీాద గినిలక్ష్మణుచేతి విల్లందుకొనునాడు వీరరసము । ఖలుతాటక సుబాహు ఖరదూషణాదుల బడగొట్టు నాడు భీభత్సరసము । భండనంబున లక్ష్మణుండు మూర్ఛిల్లిననాడు దుర్భరభయానకరసమ్ము । అంతఃపురద్రోహియైన రావణుని శీర్షములద్రుంచిన నాడు రౌద్రరసము । ప్రాణముల్లేని పాషాణమ్మునకు ప్రాణములనిచ్చు నాడు నద్భుతరసమ్ము । పట్టాభిషేకోత్సవముమాని యడవికి జనుమన్నచను నాడు శాంతరసము ॥

గీ॥ పూర్ణముగ జూపి సత్కీర్తి బొందితీవు।
అందు మూాడవదాని నాయందుబరపు।
మనుచు నిన్నాశ్రయించితి నబ్జనేత్ర ।
దశరథేశ్వరపుత్ర సీతాకళత్ర॥

(ఇట్లు వేడశ్రీహరి పినాకి పితామహులతో వచ్చి)

హరి—(రుక్మాంగదున కేల్వట్టి)

ఫీల్వా—ఆది.

కరవాలమాపు మోధరణీనాథా! ॥ కర॥
నిరుపమదయాకర । నిజముదెల్పెద ॥ కర॥
క్షితిలోన నీకీర్తి । చెన్నొందుట్లకై యీ
గతిగావించెనీ । కంజాసనుడు ॥ కర ॥
హరీంద్రుని యను । మానముదీర్పనీ
దానను బాధించె । జలజభవుడు ॥ కర ॥

వ॥ కావున నీసత్యప్రవర్తనకు మిగుల సంతసించితి నీవడుగ దలంచిన కోరికలనడుగు మొసంగెద.

రుక్మా—(చేతులు జోడించి)

సీ. అనసూయదరిబిడ్డలై సోదరన్యాయ మతిభక్తి నెరవేర్చినట్టివారి
ప్రథితసారధి బాణరథికులై త్రిపురదైత్యవినాశ మొనరించునట్టివారి
విపులసృష్టి స్థితి విలయకృత్యములకు నధిపతులై జేయునట్టివారి
సంధ్యాత్రయమున భాస్కరుని మధ్యమ్మున నిండువేడుకతోడ
నుండువారి ।

గీ. నేకముఖమున దర్శింప నిపుడు నాకు
లభ్యమైనది నాశరీరమ్ము నేటి
తో బవిత్రమయ్యెను గృతార్థుండనైతి
వాక్సతీ రమా పార్వతీ భర్తలార!

హరి—ఓ సార్వభౌమా! యింకా కొంతకాలము భూలోక సౌఖ్య మనుభవించి పిమ్మట మా నివాసమునకు రమ్ము

(అని త్రిమూర్తులు వారి వారి లోకమ్ములకుంజనిరి)

నార—రుక్మాంగద భూపవరేణ్యా! నీకీర్తి లోకమునవ్యాపించుటకై యీరీతిగావించితి నిట్టిశ్రమకలుగ జేసినందుకు క్షమింపుము.

రుక్మా—నారదమునీంద్రా! మీదయారసమే త్రిమూర్తుల దర్శనము జేయించినది. ధన్యుండనైతి.

మో—ప్రాణేశ్వరా! నాజనకునియాజ్ఞచే నీమానినసత్తముని యనుమాన ముదీర్పనెంచి యిట్టిశ్రమకలుగజేసితి నందులకు మన్నింపుము

2 అక్కయ్యా! సంధ్యావళీ మీశాంతస్వభావమును లోకమ్మున వెల్లడించుటకై నాసేవకై నిన్ను గోరియుంటినిగాని మరియొకటి గాదు క్షమింపుము.

3 నాయనా! ధర్మాంగదా! నీపితృభక్తి లోకులకు దెలియుటకై
నీగతిగావించితి. మరియొకరీతి నాలోచింపకుము. మీతల్లి వేరు
గ నన్ను వేరుగ దలంపకుము.

శ్రీ మంగళం మంగళం మంగళం

సమాప్తము.

ంలకు దెలియుట్లై
ు. మాతల్లి వెు